## క్లుప్తంగా

### ఎమ్మెల్యేను కలిసిన ఎస్సైలు


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఎస్సైలు

**ఖానాపూర్:** నియోజకవర్గంలోని ఖానాపూర్, పెంబి, దస్తూరాబాద్ మండలాలకు ఇటీవల బదిలీపై వచ్చిన నూతన ఎస్సైలు శనివారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జును మర్యాదపూర్వకంగా కలిశారు. ఉట్నూర్‌లోని తన నివాసంలో ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఎస్సైలు రాహుల్, శంకర్, సాయికుమార్ ఉన్నారు.

### పరిహారం అందజేత


రైతుకు చెక్కు అందిస్తున్న పశువైద్యాధికారి

**సారంగాపూర్:** మండలంలోని దుప్యాతండాలో రాథోడ్ రంజిత్‌కుమార్ అనే రైతుకు చెందిన రెండు ఎడ్లు గత నెలలో వరద ప్రవాహానికి వాగులో పడి మృతి చెందాయి. ప్రభుత్వం నుంచి రూ.64వేల విలువైన పరిహారం చెక్కు మంజూరైంది. శనివారం సారంగపూర్ పశువైద్యశాల వద్ద చెక్కును బాధితుడికి పశువైద్యాధికారి శ్రీకర్‌రాజు అందజేశారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

### తానూరు ఎస్సైగా రమేశ్



**తానూరు:** తానూరు మండల ఎస్సైగా శని వారం డి.రమేశ్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా పని చేసిన సందీప్ బదిలీపై నిర్మల్ వెళ్లగా నిర్మల్‌లో ఎస్సైగా పని చేసే రమేశ్ తానూరుకు వచ్చారు. నూతన ఎస్సైకి సిబ్బంది స్వాగతం పలికి సన్మానించారు.

### పెంబి ఎస్సైగా సాయికుమార్



**పెంబి:** పెంబి నూతన ఎస్సైగా సాయికుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన శంకర్ బదిలీపై దస్తురాబాద్ వెళ్లగా.. నిర్మల్‌రూరల్ పోలీస్‌స్టేషన్ నుంచి సాయికుమార్ ఇక్కడకు వచ్చారు. నూతన ఎస్సైకి సిబ్బంది స్వాగతం తెలిపారు.

### ఆరోగ్య సూత్రాలు పాటించాలి

**కుంటాల:** విద్యార్థులు ఆరోగ్యసూత్రాలు పాటించాలని కల్లూరు బస్తీ దవాఖాన వైద్యురాలు అమృతయాని సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలోని విద్యార్థులకు బాలశక్తి కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ జి.మురళి, హెల్త్ సూపర్‌వైజర్ సుజాత, హెచ్ఏ ఎన్వీఎన్ ప్రసాద్, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశావర్కర్లు దేవకి, విజయ, లక్ష్మి పాల్గొన్నారు.

### ఎస్పీకి సన్మానం


ఎస్పీని సన్మానిస్తున్న సభ్యులు

**నిర్మల్‌టౌన్:** జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో శనివారం ఎస్పీ జానకీషర్మిలను పట్టణంలోని నాయుడువాడ నెంబర్-33 గుట్ట వీరన్న ఆంజనేయ గణేశ్ మండలి సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రశాంత వాతావరణంలో గణేశుడి నిమజ్జనం నిర్వహించినందుకు వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయుడువాడ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పుల్లయ్యగారి కృష్ణ, కొరటి కంటి లింగన్న, రామ్‌మహేశ్, తాటికొండ రమేశ్, గుండ నరేశ్, గణేశ్ మండలి కార్యవర్గ సభ్యులు ఏపూరి ప్రమోద్, కొరటి కంటి సన్నీ, భరత్ తదితరులున్నారు.

### సీఐ, ఎస్సైలకు సన్మానం

**ముధోల్:** మండల కేంద్రంలో ఇటీవల గణేశుడి నిమజ్జనం శాంతియుతంగా నిర్వహించినందుకు శనివారం సీఐ మల్లేశ్, ఎస్సై సాయికిరణ్‌ను ఉత్సవ కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రోళ్ల రమేశ్, సుదర్శన్, గుంజాల నారాయణ, మేత్రి సాయినాథ్, దేవోజీ భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.

### వీడీసీ కార్యవర్గం

**కుంటాల:** మండలంలోని లింబా(కె) వీడీసీ కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ముత్యంరెడ్డి, ఉపాధ్యక్షుడిగా గోనె గజ్జారాం, రైటర్‌గా కె.గౌతమ్, కోశాధికారిగా వై.రాజుతోపాటు పలువురు సభ్యులు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో ఆత్మ మాజీ చైర్మన్ సవ్వి అశోక్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సునంద గిరీశ్‌కుమార్ పాల్గొన్నారు.

# రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

- ఏడీఏ విద్యాసాగర్


సోన్ : గంజాల్‌లో పొలాలను పరిశీలిస్తున్న ఏడీఏ విద్యాసాగర్, అధికారులు

**సోన్:** వరి పంటను బ్యాక్టీరియా, ఎండాకు తెగులు ఆశిస్తుందని.. రైతులు జాగ్రత్తగా ఉండాలని నిర్మల్ జిల్లా సహాయ వ్యవసాయాధికారి(ఏడీఏ) విద్యాసాగర్ అన్నారు. శనివారం మండలంలోని గంజాల్ గ్రామంలో రైతుల వరిపొలాలను పరిశీలించారు. పొలంలోంచి నీటిని ఎప్పటికప్పుడు బయటకు పంపాలన్నారు. నత్రజని ఎరువులు వాడొద్దని.. గట్లపైన కలుపు మొక్కలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్లాంటోమైసిన్ 100 గ్రాములను ఎకరాకు వారంలో రెండుసార్లు పిచికారీ చేయాలన్నారు. పొలం పొట్టదశలో ఉంటే వ్యవసాయాధికారుల సూచనల మేరకు కాపర్‌ఆక్సీక్లోరైడ్‌ను ప్లాంటోమైసిన్‌తో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో వినోద్, ఏఈఓ ప్రగతి, రైతులు నవీన్, వినీశ్ పాల్గొన్నారు.

**బాసర:** ఎండాకు తెగులుతో రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏవో శ్రీకర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పలువురి రైతుల వరిపొలాలను పరిశీలించారు. మొక్క ఆకు కొనల నుంచి అంచుల దాకా నీటి డాగు మచ్చలు ఏర్పడి ఎండిపోతాయని పేర్కొన్నారు. ఈ లక్షణాలు కన్పిస్తే యూరియా చల్లడం ఆపి.. పొలంలో నీటిని బయటకు పంపాలన్నారు. ప్లాంటా మైసిన్ 0.2 గ్రాములు లేదా అగ్రిమైసిన్ 0.4 గ్రాములు లీటర్ నీటికి కలిపి వారం రోజుల్లో రెండుసార్లు పిచికారీ చేయాలని సూచించారు. వారి వెంట ఏఈవో అజయ్, రైతులు కృష్ణ, శేఖర్, రమేశ్, సాయిరెడ్డి పాల్గొన్నారు.

# డీజేలు సీజ్.. పలువురిపై కేసు

**సారంగపూర్:** మండలంలోని జామ్ గ్రామంలో వినాయక నిమజ్జనం సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన ఐదు పెద్ద డీజే సౌండ్ సిస్టంలను శనివారం స్వాధీనం చేసుకొని సదరు యజమానులపై కేసులు నమోదు చేశామని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ముందుగా హెచ్చరించినప్పటికీ పెద్ద సౌండ్ సిస్టంలను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగించారని అన్నారు. అందుకే కేసులు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

**గొల్లమాడలో..**

**నర్సాపూర్(జి):** మండలంలోని గొల్లమాడ గ్రామంలో ఇద్దరు డీజే య జమానులపై న్యూసెన్స్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై హన్మాండ్లు పేర్కొన్నారు. నిబంధనలను ఉల్లంఘించి పెద్దపెద్ద శబ్దాలతో కూడిన సౌండ్ సిస్టంను ఉపయోగించి ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన మహారాష్ట్రకు చెందిన రూపేశ్ జైస్వాల్, శైలేష్ జైస్వాల్‌పై న్యూసెన్స్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

**విధులకు ఆటంకం కలిగించినందుకు..**

**నిర్మల్‌టౌన్:** పోలీసుల విధులకు ఆటంకం కల్గించిన ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు రూరల్‌రూరల్ ఎస్సై సాయికుమార్ తెలిపారు. ఈనెల 16న జిల్లా కేంద్రంలోని మంజులాపూర్‌లో గణేశుడి నిమజ్జన శోభాయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ శ్రవంత్‌పై దర్శనం ముత్యం, ప్రవీణ్, దేవ వినయ్, సంతోష్‌కుమార్, భోజన్నలు దౌర్జన్యానికి దిగారు. దీంతో కానిస్టేబుల్ రూరల్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేయగా వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

## నేడు కోదండరాం రాక

**ఖానాపూర్:** జిల్లాకేంద్రంలో ఆదివారం జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఎమ్మెల్సీ, టీజేఎస్ అధినేత కోదండరాం హాజరుకానున్నారని టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు తిలక్‌రావు తెలిపారు. శనివారం పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని పెన్షనర్ల సంఘ భవనంలో తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో కార్యక్రమం ఉంటుందని.. ఉద్యమకారులు తరలిరావాలని పేర్కొన్నారు.

**ముధోల్:** నిర్మల్‌లో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్సీ కోదండరాం రానున్నట్లు టీజేఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినోద్‌కుమార్ తెలిపారు.

# ‘పీఆర్టీయూ’తోనే సమస్యల పరిష్కారం


నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న నాయకులు

**భైంసా:** పీఆర్టీయూతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు నరేంద్రబాబు అన్నారు. శనివారం భైంసా పట్టణంలోని పీఆర్టీయూ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా పీఆర్టీయూ భైంసా మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా ఎస్.గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా నంగొల్లకృష్ణ, అసోసియేట్ అధ్యక్షుడిగా దస్తగిరిఖాన్, ఉపాధ్యక్షుడిగా బాబురావు, మహిళా ఉపాధ్యక్షురాలిగా కె.అపర్ణ, కార్యదర్శిగా ముత్తన్న, మహిళా కార్యదర్శిగా శైలజ ఎన్నికయ్యారు. పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బీవీ రమణారావు, సంఘ సభ్యులు ఎ.గోపాల్ తదితరులు ఉన్నారు.

# సమస్యలపై పోరాడేవారికే మద్దతివ్వండి

- ట్రస్మా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు శేఖర్‌రావు


శేఖర్‌రావును సన్మానిస్తున్న ట్రస్మా బాధ్యులు

**నిర్మల్:** సమస్యలపై అవగాహన ఉండి, వాటి పరిష్కారం కోసం పోరాడే వారినే ఎమ్మెల్సీగా గెలిపించి, శాసనమండలికి పంపాలని తెలంగాణ ప్రైవేటుస్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్(ట్రస్మా) రాష్ట్ర మాజీ అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు అన్నారు. రానున్న ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిగా నిలువనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాకేంద్రంలోని వశిష్ఠ స్కూల్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసందర్భంగా ట్రస్మా నాయకులు ఆయనకు మద్దతు ప్రకటించారు. ట్రస్మా జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముస్తాక్, జిల్లా ఉపాధ్యక్షుడు అబ్బాస్, పట్టణాధ్యక్షుడు శ్రీధర్, కార్యదర్శి శ్యామ్, కోశాధికారి కౌశిక్, భైంసా పట్టణాధ్యక్షుడు రఘునాథచారి తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంపై అవగాహన


మల్లాపూర్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

**నర్సాపూర్(జి):** చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మివిశారద సూచించారు. శనివారం మండలకేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల ఎత్తు, బరువు కొలతల వివరాలను నమోదు చేసుకున్నారు. ఏఎన్ఎంలు సక్కుబాయి, శకుంతల అంగన్‌వాడీ టీచర్లు గంగామణి, అరుణ, సునీత, సులోచన, గంగవ్వ, అనీస్ బేగం, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

**ఖానాపూర్:** పోషణ మాసోత్సవంలో భాగంగా పట్టణంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం పోషకాహారంపై అవగాహన కల్పించారు. 11, 12 వార్డుల పరిధిలోని రాజీవ్‌నగర్, సుభాశ్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు పోషకాహారంతో కలిగే ప్రయోజనాలను వివరించారు. మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్యామల, షబ్బీర్‌పాషా, టీచర్లు ఆర్.విజయలక్ష్మి, సరోజ, మమత తదితరులు ఉన్నారు.

**లక్ష్మణచాంద:** మండలంలోని మల్లాపూర్ ఉన్నత పాఠశాలలో కిశోర బాలికలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు లలిత, సునీత తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి


ఖానాపూర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు


కల్లూర్‌లో నినాదాలు చేస్తున్న నాయకులు

**ఖానాపూర్:** పట్టణంలోని తిమ్మాపూర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 12వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అడ్డగట్ల రాజన్న, ఎనగందుల రమణయ్య, బింగి అనిల్, నారాయణ, భీమన్న, నర్సయ్య, శ్రీనివాస్, రమేశ్, దత్తాద్రి, సుధాకర్, రాజు, రాజేశ్వర్, నాగరాజు, కిషన్ తదితరులు ఉన్నారు.

**కుంటాల:** మండలంలోని కల్లూరులో శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు గుద్దేటి గంగాధర్, గట్టుపల్లి శ్రీనివాస్, సాయిరాం, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అటెన్షన్ ప్లీజ్.. గుంతలతో చింత



**కడెం:** మండలంలోని బెల్లాల్ ఎక్స్‌రోడ్డు నుంచి పెద్ద బెల్లాల్ వెళ్లే బీటీ రోడ్డు గుంతలమయంగా మారింది. దీంతో ఈ దారి గుండా రాకపోకలు సాగించే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: మల్లారెడ్డి, ఆర్‌అండ్‌బీ డీఈ, ఫోన్: 94906 51358

# విద్యార్థులను ఇంటివద్ద చదివించాలి


రాజూరలో మాట్లాడుతున్న హెచ్‌ఎం రాజేశ్వర్

**లోకేశ్వరం:** విద్యార్థులను తమ తల్లిదండ్రులు ఇంటి వద్ద తప్పనిసరిగా పాఠాలు చదివించాలని మండలంలోని రాజూర ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేశ్వర్ అన్నారు. శనివారం మండలంలోని ధర్మోర, రాజూర, పంచగుడి, వట్టోలి, రాయపూర్‌కాండ్లీ, లోకేశ్వరం గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించారు. పౌష్టికాహారం, నాణ్యమైన విద్య అందిస్తున్నామని.. క్రమం తప్పకుండా పిల్లలను పాఠశాలలకు పంపాలని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**పోషకుల సమావేశం**

**భైంసారూరల్:** మండలంలోని మహాగాం ప్రాథమిక పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులు పోషకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయుడు కృష్ణ మాట్లాడుతూ పాఠశాల నుంచి పిల్లలు ఇంటికిరాగానే హోంవర్క్ చేయించాలన్నారు. ఇంటి వద్ద తల్లిదండ్రులు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. ఇటీవల పలు కార్యక్రమాల్లో విద్యార్థులు గీసిన బొమ్మలు, ప్రతిభ కనబరిచిన వారి వివరాలను పోషకులకు తెలియజేశారు. మధ్యాహ్న భోజనం, పాఠశాలలో సమస్యలపై చర్చించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రేవతి, ఉపాధ్యాయులు, పోషకులు ఉన్నారు.

**ముధోల్‌లో..**

**ముధోల్:** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల పోషకులతో ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించారు. ఇటీవల పాఠశాలకు 10కుర్చీలు అందించిన విశ్రాంత ఉద్యోగి రవికుమార్‌ను ఉపాధ్యాయులు సన్మానించారు. బందారి గంగాధర్, శ్వేత రవికిరణ్‌గౌడ్, యాహియ్యఖాన్, పాఠశాల చైర్మన్ భూషి రాధ, ఉపాధ్యాయులు భీమోజీ నీలిమా, వడ్నం వీణ, నాయకులు చిన్నన్న, మల్లెపూల మోహన్, రాములు పాల్గొన్నారు.

## సంక్షిప్త వార్తలు

**సీజనల్ వ్యాధులపై అవగాహన**

**ఖానాపూర్:** గ్రామాల్లోని ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని పెంబి పీహెచ్‌సీ వైద్యాధికారి సంతస్‌రెడ్డి, ఎంపీవో రత్నాకర్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలకు నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. సిబ్బంది ఉన్నారు.

**ఆలయంలో పూజలు**

**బాసర:** మండలకేంద్రంలోని శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పడిపెల్లి గంగాధర్ కుటుంబసభ్యులతో దర్శించుకుని పూజలు చేశారు. బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్నాల సాయినాథ్ పటేల్ వారిని శాలువాతో సన్మానించి అమ్మవారి ప్రసాదం అందజేశారు.

**పాఠశాలలో మాక్ పోలింగ్**

**నర్సాపూర్(జి):** మండల కేంద్రంలోని అరవింద పాఠశాలలో శనివారం మూడు నుంచి ఏడో తరగతి విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ, ఓటు వేసే విధానం, ఓట్ల లెక్కింపుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. హెచ్‌ఎం భోజారెడ్డి, మాజీ జెడ్పీటీసీ చిన్నరామయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**నూతన ఎస్సైకి సన్మానం**

**ఖానాపూర్:** బదిలీపై వచ్చిన ఖానాపూర్ నూతన ఎస్సై రాహుల్ గైక్వాడ్‌ను శనివారం బీఆర్ఎస్, బీజేపీ నాయకులతోపాటు పలువురు వేర్వేరుగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో టీకు ప్రకాశ్, స్వామి, రవి, రాజ్‌కుమార్, రాజేశ్వర్, అశోక్, అజయ్, నరేశ్, లాజర్, రాజు, మహిపాల్, శ్రీకాంత్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

**మాజీ ఎమ్మెల్యే పరామర్శ**

**లోకేశ్వరం:** మండలంలోని పొట్‌పల్లిలోని లక్ష్మణ్‌పటేల్ తల్లి, రాజూరలో అప్ప పోతన్న, తోట సంజీవ్, హవర్గలో రామకృష్ణ అనా రోగ్యంతో మృతిచెందారు. శనివారం ముధోల్ మాజీ ఎమ్మెల్యే నారాయణ్‌రావు పటేల్ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్, సుదర్శన్‌రెడ్డి, సుధీర్ రెడ్డి, రత్నాకర్‌రావు, షఫీ, కపిల్, గన్ను నర్సారెడ్డి, రాంచందర్‌రెడ్డి, ఓం ప్రకాశ్ లడ్డా, నారాయణ్‌రెడ్డి, నర్సన్న తదితరులు ఉన్నారు.

**‘గురజాడ’జయంతి**

**సోన్:** మండలంలోని సిద్దులకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం మహాకవి, సంఘ సంస్కర్త గురజాడ అప్పారావు జయంతి నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు హరీశ్‌రెడ్డి గురజాడ రచనలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కదారి దశరథ్, చంద్రశేఖర్ రెడ్డి, బి.నరేందర్, టి.నరేందర్, చంద్రశేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**కుంటాల:** తెలుగు భాష మహాకవి గురజాడ అప్పారావు జయంతిని శనివారం కుంటాల శాంతినికేతన్ పాఠశాలలో నిర్వహించారు. ప్రిన్సిపాల్ సంతోష్, డైరెక్టర్ ప్రవీణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఖానాపూర్‌లో వర్షం


ఖానాపూర్‌లో కురుస్తున్న వర్షం

**ఖానాపూర్:** పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం వర్షం కురిసింది. రోజంతా ఎండవేడిమి కారణంగా ప్రజలు ఉక్కపోతతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మధ్యాహ్నం కురిసిన వర్షంతో వాతావరణం చల్లబడింది.

**కడెం:** మండల కేంద్రంతోపాటు మండలంలోని కొండుకూర్, కన్నాపూర్, పాండ్వపూర్‌లో శనివారం భారీ వర్షం కురిసింది. వారం రోజులుగా ఎండ తీవ్రత పెరగడంతో జనం ఉక్కపోతతో ఇబ్బందులు పడ్డారు. భారీ వర్షంతో వాతావరణం చల్లబడి ఉపశమనం లభించింది.

# బాధిత కుటుంబాలకు సాయం


జాఫ్రపూర్‌లో ఆర్థికసాయం అందిస్తున్న మిత్రులు


దేగాంలో సాయం అందిస్తున్న గ్రామస్తులు

**సోన్:** మండలంలోని జాఫ్రపూర్ గ్రామానికి చెందిన శ్రీ రామోజీ రవీందర్ అనే యువకుడు ఇటీవల అనా రోగ్యంతో మృతి చెందాడు. అతడితో గ్రామంలోని పాఠశాలలో 1995–96లో పదో తరగతి చదివిన మిత్రులు రూ.58వేలను జమ చేసి శనివారం బాధిత కుటుంబానికి సాయంగా అందజేశారు. అధైర్యపడొద్దని.. అండగా ఉంటామని వారి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో సందీప్, శ్రీనివాస్, లక్ష్మణ్, జగన్మోహన్ రెడ్డి, శ్రీనివాస్, మొహినొద్దీన్ తదితరులు ఉన్నారు.

**భైంసారూరల్:** మండలంలోని దేగాం గ్రామంలో పంచాయతీ కార్మికుడిగా పని చేసే హన్మంతు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. గ్రామస్తులు ఆయన కుటుంబానికి అండగా నిలిచారు. శనివారం ఆర్థికసాయంగా రూ.50వేలను బాధిత కుటుంబానికి అందించారు.

# ‘వికసిత్ భారత్’లో భాగస్వాములవ్వాలి


మామడ: కొరిటికల్‌లో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్‌రెడ్డి

**మామడ:** వికసిత్ భారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కొరిటికల్ గ్రామంలో నిర్వహించిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి.. పార్టీలో సభ్యులుగా చేర్చాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రావణ్‌రెడ్డి, ఏలేటి లింగారెడ్డి, దువేందర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**లక్ష్మణచాంద:** వికసిత్ భారత నిర్మాణంలో అందరం భాగస్వాములం అవుదామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని పొట్టపెల్లి(కే) గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 25వరకు ఇంటింటికీ తిరిగి బీజేపీలో సభ్యులుగా చేర్చాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్‌రెడ్డి, సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా కన్వీనర్ కమల్ నయన్, మండల కన్వీనర్ అడ్వాల రమేశ్, మండలాధ్యక్షుడు పోలాస గోవర్ధన్, మోహన్‌రెడ్డి, గుడ్ల రంజిత్, అశోక్, శేఖర్, మల్లేశ్ పాల్గొన్నారు.

**బీజేపీ సభ్యత్వ నమోదు**

**భైంసారూరల్:** బీజేపీతోనే అన్నివర్గాల అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తాలోడ్ శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని మాటేగాం, హంపోలి, బోరిగాం, హజ్గుల్ గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ సుష్మారెడ్డి, భూమేశ్, లక్ష్మణ్‌పటేల్, మల్లేశ్, సుధాకర్, మహేందర్, ప్రకాశ్‌పటేల్, తిరుపతి, అశోక్, సాయినాథ్, దత్తుపటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా నిమజ్జనం జరుపుకోవాలి


సీఐ నవీన్‌కుమార్‌ను సన్మానిస్తున్న సభ్యులు

**సోన్:** ప్రశాంత వాతావరణంలో గణేశుడి నిమజ్జనం నిర్వహించుకోవాలని సోన్ సీఐ నవీన్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని కడ్తాల్ గ్రామంలో వినాయకుడి మండపం వద్ద పవర్స్, హిందూ సేనా యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సీఐని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.